
రోజా మూవీస్
వేటగాడు
ఈస్ట్మన్ కలర్
పాటలు: వేటూరి సంగీతం: చక్రవర్తి
దర్శకత్వం: కె. రాఘవేంద్రరావు B.A.,
లక్ష్మీఫిలింస్
నిర్మాతలు: ఎం. అర్జునరాజు, కె. శివరామరాజు
నిర్వహణ: కుమార్జీ

— నటీనటులు —

విశ్వ విఖ్యాత నటసార్వభౌమ

డాక్టర్ ఎన్. టి. రామారావు బి. ఏ.

శ్రీదేవి, సత్యనారాయణ, రావు గోపాలరావు, పుష్పలత

అల్లు రామలింగయ్య, పండరీబాయి, నాగేష్, మమత, శ్రీలక్ష్మి
చలపతిరావ్, విజయలక్ష్మి, ఆనంద మోహన్, జగ్గారావు, బేబీసుధ
సి. హెచ్. అప్పారావు, సూర్యచంద్రరావు జి. యన్. స్వామి
వీరభద్రరావు, వంగా అప్పారావు, రాజ్ కుమార్, బుడేఖాన్
మరియు ప్రమోద్‌కుమార్

సాంకేతిక సారథ్యం

కథ, మాటలు — జంధ్యాల
పాటలు — వేటూరి
నేపథ్యగానం — పి. సుశీల, జానకి, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం
కళ — భాస్కరరాజు   సహాయకులు — రామచంద్రసింగ్
స్టూడియో — ఎ. వి. యం, వాహిని
అవుట్‌డోర్ యూనిట్ — శారదా ఎంటర్ ప్రైజెస్, దేవర్ ఫిలింస్
లేబరేటరీ — ప్రసాద్ ఫిలిం లేబరేటరీ
మేకప్ — రమేష్, మాధవరావు, సురేష్‌బాబు, నాగేశ్వరరావు
ముత్తు సాంబయ్య, కోటేశ్వరరావు
దుస్తులు — కృష్ణ, రామనాథం
ఎన్. టి. ఆర్ కాస్ట్యూమ్స్ — యాక్స్ టైలర్స్, విజయవాడ (వాసేశ్వరరావు)
ఆపరేటివ్ కెమెరామెన్ — యస్. నవకాంత్
కూర్పు — కోటగిరి వెంకటేశ్వరరావు
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ — కె. యస్. ప్రకాష్
పబ్లిసిటీ — లక్ష్మి పబ్లిసిటీస్
పబ్లిసిటి ఇన్‌ఛార్జి — మోహన్‌కుమార్   స్టిల్స్ — శ్యామ్‌కుమార్
పబ్లిక్ రిలేషన్స్ — ప్రమోద్‌కుమార్   పబ్లిసిటి డిజైన్స్ — ఈశ్వర్
ఫైట్స్ — సురేంద్ర అండ్ కసమ్ (బొంబాయి)
నృత్యాలు — సలీం   ప్రొడక్షన్ కంట్రోలర్ — పి. చంద్రశేఖర్
రికార్డింగ్, రీరికార్డింగ్ — ఎస్. పి. రామనాథన్ (ప్రసాద్ స్టూడియో)
నిర్వహణ — కుమార్జి

.... పాటలు ....

పాట 1 రచన : శ్రీ వేటూరి సుందరరామ్మూర్తి

పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల

అతడు : బంగారు బాతు గుడ్డు — బందారు తొక్కుడు లడ్డు
సై అనవే నా సరసకు రావే
చక్కెర తునక కిక్కురు మనక పక్కకువస్తే చేరుస్తానే ఒడ్డు

ఆమె : గాడిద గుడ్డు ॥బంగారు॥

అతడు : తీగనడుములో రాగమున్నది — పాల సొగసులో మీగడున్నది
వయసు వరదలా పొంగుతున్నది—మనసు మరదలా అంటూవున్నది
తుంటరి గుంట ఒంటరిగుంటే వంటికి మంచిది
కాదీ పొద్దు లడ్డూ నా లడ్డూ

ఆమె : గాడిద గుడ్డు
అబ్బాయ్ వళ్ళు ఎలా వున్నది—అమ్మాయ్ వాటం తెలియకున్నది
చెయ్యి తగిలినా చెంప పగిలినా తడిమి చూసుకొని
పడతావయ్యో రోడ్డు ఓ బిడ్డూ

అతడు : గాడిద గుడ్డు ॥బంగారు॥

అతడు : కన్నుమన్నదీ గడుసు చిన్నది — కిన్నుకిన్నసీ అడుగుతున్నది
పగటి చుక్కలా వెలుగుతున్నది — వసుచుదిక్కులా ఎదురేవున్నది
లకుముకి పిట్టా తికమక పెడితే చెకుముకి దెబ్బ
తినిపిస్తానే లడ్డూ నా లడ్డూ

ఆమె : గాడిద గుడ్డు
హల్లో మిష్టర్ అడవి రాముడు
అల్లరిపెట్టె డ్రైవర్ రాముడు
తాత తుపాకి పాత గిరాకి
పిల్ల చలాకి చూపిస్తాలే చూడు ఓ బిడ్డూ ॥॥బంగారు॥

పాట 2 రచన : వేటూరి సుందరరామ్మూర్తి

పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల

అతడు : ఆకుచాటు పిందె తడిసె — కోకమాటు పిల్ల తడిసె
ఆకాశ గంగొచ్చింది అందాలు ముంచెత్తింది

గోదారి పొంగొచ్చిందీ కొంగుల్ని ముడిపెట్టింది

ఆమె : గూడు చాటు గువ్వ తడిసె - గుండెమాటు గుట్టు తడిసె
ఆకాశ గంగొచ్చింది అందాలు ముంచెత్తింది
గోదారి పొంగొచ్చింది కొంగుల్ని ముడిపెట్టింది

అతడు ; ముద్దిచ్చి ఓ చినుకు ముత్యమై పోతుంటే
చిగురాకు పాదాల సిరిమువ్వ లవుతుంటే
ఓ చినుకు నినుతాకి తడి ఆరిపోతుంటే
ఓ చినుకు నీ మెడలో నగలాగ నవుతుంటే

ఆమె : నీ మాటవిని మబ్బు మెరిసి - జడివానలే కురిసి కురిసి
వళ్ళు తడిసి వెల్లువిరిసి
వలపు సరిగంగ తానాలు చెయ్యాలి ||ఆకుచాటు||

ఆమె : మైమరచి ఓ మెరుపు నిన్నల్లుకుంటుంటే
ఎదలోన ఓ మెరుపు పొదరిల్లు కడుతుంటే
ఓ మెరుపు నీ చూపై ఉరిమేసి రమ్మంటే
ఓ మెరుపు నీ నవ్వై నన్నే నమిలేస్తుంటే

అతడు : అహ నీ పాట విని మెరుపులొచ్చి
నీ విరుపులే ముడుపులిచ్చి - చలిని పెంచి చెలిమి పంచి
తలలు వెచ్చంగా తడియార్చుకోవాలి ||ఆకుచాటు||

పాట 3 — రచన : వేటూరి సుందర్రామ్మూర్తి
పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం, సుశీల

ఆమె : పుట్టింటోళ్ళు తరిమేశారు - కట్టుకున్నోడు వదిలేశాడు
పట్టుమని పదారేళ్ళురా నా సామి - కట్టుకుంటే మూడే ముళ్ళురా !

అతడు : అయ్యో పాపం పాపాయమ్మ - టింగురంగా బంగారమ్మ
పట్టుచూస్తే పాతికేళ్ళులే.... ఓ రాణీ
కట్టుకతలు చెప్పమాకులే ||పుట్టింటోళ్ళు||

ఆమె : గడపదాటిన్నాడే కడప చేరాను - తలకపోసిన్నాడే తలుపుతీశాను
వలపులన్నీ కలిపి వంట చేసుంచాను
ఇంటికొస్తే సామి వడ్డించుకుంటాను - వడ్డించుకుంటాను

అతడు : అమ్మతోడు ఆదివారంనాడు - అన్నమైనా అంటుకోను నేను
అమ్మమ్మతోడు అర్ధరాతిరి - ముద్దుకైనా ముట్టుకోను
ముద్దుకైనా ముట్టుకోను ||పుట్టింటోళ్ళు||

ఆమె : గజ్జెలున్నన్నాళ్ళు ఘల్లు మంటుంటాను
రంగమున్నన్నాళ్ళు రంగేసుకుంటాను
తోడు దొరికేన్నాడు గూడు కట్టుకుంటాను
నీమీద ఒట్టు నువ్వే. నువ్వే మొగుడనుకుంటాను
మొగుడనుకుంటాను

అతడు : అమ్మతల్లి ఆషాఢమాసం — అందులోనూ ముందుంది మూఢం
అమ్మబాబోయ్ కాలేసు నీతోను
నన్నిడిచి పెట్టమ్మా నాంచారమ్మా ॥పుట్టింటోళ్ళు॥

పాట 4 రచన : వేటూరి సుందర్రామ్మూర్తి
పాడినవారు : యస్. జానకి

ఆమె : ఇది పువ్వులు పూయనితోట — ఏ ప్రేమకు నోచని కోట
పగిలిన నా గుండెలలో
రగులుతున్న రాగం ఈ పాట ॥ఇది పువ్వులు॥

ఆమె : పువ్వులకే నవ్వులు నేర్పిన ప్రేమతోట ఇది ఒకనాడు
చిగురించని మోడులతో — నిదురించని గుండెలలో
చితిపేర్చిన వల్లకాడు ఈనాడు
కట్టుకున్న మాలికోసం కన్నబిడ్డ రోజాకోసం
ఇక్కడే.... ....కదులుతోంది వ్యధతో ఒకప్రాణం ॥ఇది పువ్వులు॥
శీలానికి కాలంమూడి కాలానికి ఖర్మంకాలి
న్యాయానికి గాయం తగిలి గాయంలో గేయం రగిలి
నెత్తురులో దీపం వెలిగె వెలుతురుకే శాపం తగిలె
ఇది మాతృహృదయమే మృత్యునిలయమై ఎగసిన విలయ తరంగం
మది రుద్రవీణ నిర్నిద్రగానమున పలికే మరణమృదంగం
అందుకే.... ....పలుకుతోంది శ్లోకం నా శోకం ॥ఇది॥

పాట 5 రచన : వేటూరి సుందర్రామ్మూర్తి
పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల

అతడు : జాబిలితో చెప్పనా
జాము రాతిరి నిదురలోన నీవుచేసిన అల్లరి చెప్పనా — రోజా....

ఆమె : జాబిలితో చెప్పనా
జాము రాతిరి కలలలోనా నీవు రేపిన అలజడి చెప్పనా — రాజా....

అతడు : రుమ్మెద అంటని తేనెలకై — తుంటరి పెదవికి దాహాలు
ఆమె : చుక్కలు చూడని చీకటిలో — దిక్కులు కలవని విరహాలు

అతడు చూపులలో చలి చురచురలు

ఆమె : ఆ చలి తీరని విరవిరలు

అతడు అన్నీ ఆవిరి పెడుతుంటే

ఆమె : నన్నే అల్లరి పెడుతున్నావని
చెప్పనా చెప్పనా చెప్పనా ॥జాబిలితో॥
గొంతులు దాటిన గుండెల - కోయిల పాడని గీతాలు

అతడు : సూర్యుడు చూడని గంగలలో అలలై పొంగిన అందాలు

ఆమె : కౌగిట కాముని పున్నములు

అతడు వెన్నెల వీణల సరిగమలు

ఆమె : పేరంటానికి రమ్మంటే

అతడు : పెళ్ళికి పెద్దవు నీవేలెమ్మని చెప్పనా ॥జాబిలితో॥

పాట 6 రచన : వేటూరి సుందరరామ్మూర్తి

పాడినవారు బాలసుబ్రహ్మణ్యం, సుశీల అండ్ కోరస్

అతడు : కోయిలారో

కోరస్ కుహూకుహూ కోహీలీ - కూతమీన లాహిరీ॥

అతడు : కొండమీద సందమామ కోనలోన కోయబామ
పక పక లాడింది నా పట్టు తప్పింది
దీని ముక్కుకు తాడెయ్య బల్ చక్కాలిగిలి దీనందం
చుక్కలు మొక్కెయ్య ఈ చక్కని చుక్కే నా సొంతం

ఆమె : కొండమీన సందమామ కోనలోన కోయమామ
తొంగి చూశాడు నాకొంగు లాగాడు
ఈడి ముక్కుకి తాడెయ్య బల్ చక్కాలిగిలి ఈడందం
చుక్కలు పక్కెయ్య ఈదక్కిన దిక్కే నా సొంతం ॥కొండమీన॥

అతడు : ఎండల్లో వానలాగే ఎంటపడ్తాను
కొండల్లో కోనలాగే జంటగుంటాను
ఆ మూడు ముళ్ళేసి ఈ ముద్దు చెల్లిస్తా

ఆమె : అయిదు ప్రాణాల అందం ఆరతిస్తాను
ఏడూ జన్మాల బంధం హారమేస్తాను
ఈ ముద్దు చెల్లిస్తే ఆ హద్దు చెరిపేస్తా ॥కొండమీన॥

అతడు : ఏరంటి నిన్నుజూసి ఎల్లువౌతాను
వరదల్లే పొంగుతుంటే వంతెనేసాను
ఎన్నెల్లో గోదారి కౌగిట్లో పొంగిస్తా
ఆమె : ఆకాశమైతే నువ్వు చుక్కనౌతాను
అందాల జాబిల్లైతే పక్కనుంటాను
మల్లెల్లో యిల్లేసి మనసంతా యిచ్చేస్తా ॥కొండమీద॥

పాట 7

రచన : వేటూరి సుందరరామ్మూర్తి

పాడినవారు : సుశీల, బాలసుబ్రహ్మణ్యం

అతడు : ఓసోసి ఓర్నీ ఊతకొచ్చింది పిట్ట
ఓసోసి పిల్లకోడిపెట్ట – నా పయ్యారి పావురాయి పిట్ట – నువ్వు
సందెకాడ సన్నజాజులెట్ట – నేను సందుజూసి నీకు కన్నుగొట్ట
ఆమె ; ఓసోసి ఓర్నీ పొగరుమీదుంది గిత్త
ఓరోరి పుట్టతేనెపట్టు – నా కన్నెఈడు నీకు తోడుపెట్ట – నేను
సందెకాడ సన్నజాజులెట్ట – నువ్వు
సందుజూసి నాకు కన్నుగొట్ట ॥ఓసోసి॥
అతడు ; నీ సోకు చీకటింట దీపమెట్ట – నా ఊపు ఊరుదాటి ఉట్టికొట్ట
ఆమె : వయసుల్లో వసపిట్ట సనపెట్ట – మనసుల్లో వలపిట్టా జతకట్టా
అతడు ; తైతక్కలాడాల నువ్విట్టా నేనిట్టా
ఆమె : తైపెక్కిపోవాల ఆ సెట్టూ ఈ పుట్టా
నీకు ముద్దుమీద ముద్దు నేను పెట్ట
అతడు : అది చూసినోళ్ళ కన్నుకుట్ట
హరి : అయ్యబాబోయ్ యిదేంటి ॥ఓసోసి॥
అతడు : మల్లెపూల పిల్లగాలి మంటపెట్ట – ఒంటపలపు జంటతేనె వంటపట్ట
ఆమె ఆమాట వింటె మనసులోన గంటకొట్ట
పుటకలోని పులకరింత కొంగుపట్ట
అతడు వేడెక్కిపోవాల నువ్విట్టా నేనిట్టా
ఆమె డీడిక్కిలాడాల ఇట్టా ఇట్టిట్టా
అతడు నేను ముద్దుమీద ముద్దు నీకుపెట్ట
ఆమె . అది చూసినోళ్ళ కన్నుకుట్ట
హరి : మళ్ళీ యిదేంటి ॥ఓసోసి॥


రోజా మూవీస్
వేటగాడు
కె. రాఘవేంద్రరావు B.A.